మానవత్వం చాటుకున్న ఆర్‌టిసి ప్రయివేట్ కంట్రోలర్

శివారెడ్డికి నగదును అందజేస్తున్న రోషిణి

ప్రజాశక్తి-రాయచోటి

రాయచోటి బస్టాండ్‌లోని ఎపిఎస్ ఆర్‌టిసి కంట్రోల్‌లో పనిచేసే ప్రయివేట్ కంట్రోలర్ రోషిణి తన మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకెళితే...గొట్టివీడుకి చెందిన శివారెడ్డి అనే ప్రయాణికుడు రూ.2500 డబ్బులు తోపాటు అతని బస్సు పాసు కార్డులు బస్సులో మరచిపోయారు. అదే బస్సులో ప్రయాణిస్తున్న మరో ప్రయాణికుడు బస్టాండ్‌లోని ప్రయివేట్ కంట్రోలర్ రోషిణి చేతికి తెచ్చి ఇచ్చారు. ఆ కార్డులోని ప్రయాణికుడి సెల్ నెంబర్, పేరు కనుక్కొని శివారెడ్డికి తిరిగి డబ్బులు, బస్సు పాసులను అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఆర్‌టిసి డిఎంతోపాటు ఆర్‌ఎం రోషిణిని అభినందించారు.

విద్యుత్ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలి

- యుఇఇయు జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ

ప్రజాశక్తి-రాయచోటి

విద్యుత్ రంగ సంస్థలను ప్రయివేటీకరణను ఆపాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (యుఇఇయు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.వి.రమణ పేర్కొన్నారు. విద్యుత్ రంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపి, ఉద్యోగులు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ అఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అండ్ ఇంజినీర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ విద్యుత్ రంగం ప్రయివేటీకరణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రానున్న కాలంలో పెనుమార్పులకు శ్రీకారం చుడుతున్నాయని, ఈ రంగాన్ని పూర్తిగా ప్రయివేటు వ్యక్తులకు అప్పజెప్పేందుకు అడుగుల వేస్తున్నాయని పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ప్రభుత్వ కార్యాలయాలకు, వ్యాపార సంస్థలకు ప్రీపెయిడ్ మీటర్లను తీసుకువచ్చారన్నారు. త్వరలో గృహాలకు కూడా తీసుకువస్తున్నారని తెలిపారు. మనిషికి కూడు, గూడు, గుడ్డ, విద్య, వైద్యం ఎంత ముఖ్యమో అదే స్థాయిలో విద్యుత్ అనేది కూడా దైనందిన జీవితంలో ముఖ్యమైదని పేర్కొన్నారు. అలాంటి నిత్య అవసరమైన విద్యుత్‌ను ప్రయివేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తే ప్రజల తిరగబడాలని పిలుపునిచ్చారు. ఇదే పద్ధతి జరిగితే అటు రైతులకు గానీ, సామాన్య ప్రజలకు కానీ, సంస్థలో పని చేసే ఉద్యోగ కార్మిక వర్గానికి చాలా నష్టం జరుగుతుందన్నారు. విద్యుత్ రంగం ప్రయివేటీకరణ ఆపాలని కోరారు.

నిరసన తెలుపుతున్న యుఇఇయు నాయకులు

యుఇసిడబ్ల్యూయు డిస్కం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో అవుట్ సోర్సింగ్ పద్ధతుల పనిచేస్తున్న వారం దరినీ క్రమబద్ధీకరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్థను ప్రయివేటు వారికి అప్పజెప్పే ప్రయత్నం మానుకోవాలని, కార్మికుల హక్కులను కాపాడాలని, విద్యుత్ సంస్థను పరిరక్షించుకుందామని నినాదాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో యుఇఇయు నాయకులు రెడ్డప్ప, శ్రీనివాసులు నాయుడు, ఖాదర్ బాషా, చిన్న కృష్ణ, డివిజన్ అధ్యక్షులు నగేష్ గౌడ్, శ్రీధర్, విశ్వనాథ్, రవీంద్ర రెడ్డి,చిన్న, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి పట్టని రైతుల ఆక్రందన

- కలెక్టరేట్ ఎదుట నిరసనలో వైసిపి నాయకులు

ప్రజాశక్తి-రాయచోటి

కూటమి ప్రభుత్వానికి రైతుల ఆక్రమందన పట్టడం లేదని, రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటాం కొనసాగిస్తామని వైసిపి నాయకులు అన్నారు. శుక్రవారం రాయచోటిలో రైతు పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. కలెక్టరేట్ గేట్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు రైతులు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు చెప్పిన ష్యూరిటీ ఏమో గానీ ప్రజలపై బాదుడు మాత్రం గ్యారెంటీ అయిందని ఎద్దేవా చేశారు. వైసిపి జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి మాట్లాడుతూ రైతు గోడును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలను ఇచ్చి, పబ్బం గడుపుకుని, ఇప్పుడు ప్రజలను నిలువునా ముంచే సిందన్నారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ చంద్ర బాబు నాయుడు అప్పుడు కానీ, ఇప్పుడు కానీ రైతు వ్యతిర్కేన్నారు. కరువు మండ లాలను ప్రకటనలతోనే సరిపెట్టారని, రైతులకు ఏమి మేలు చేయ లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన వారిపై అక్రమకేసులు పెట్టుచున్నారని తెలిపారు. చంద్రబాబు ఇకనైనా రైతులపై దయచూపాలని, రైతులకు, ప్రజలకిచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం అన్నింట్లో విఫలమయిందని పేర్కొన్నారు. వైసిపి హయాంలో రైతులకు బాగా గౌరవం ఉండేదన్నారు. పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ఆరు నెలల పాలనా కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు విస్వాసం కోల్పోయారన్నారు. ఉచిత గ్యాస్ తుస్సుమందన్నారు. మహిళలకు ఉచిత ఆర్‌టిసి బస్సు ప్రయాణం హుళ్లక్కేనన్నారు.

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైసిపి నాయకులు, కార్యకర్తలు

రైతు భరోసా కేంద్రాలను, గ్రామ సచివాలయ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ జిల్లా వ్యవసాయ సలహా అధ్యక్షుడు సుకుమార్‌రెడ్డి, మండల కన్వీనర్లు గడికోట జనార్దన్‌రెడ్డి, ఉదయ్ కుమార్‌రెడ్డి, యదుభూషన్‌రెడ్డి, జడ్‌పిటిసిలు మాసన వెంకటరమణ, వెంకటేశ్వరరెడ్డి, రత్నమ్మ, ఎంపిపిలు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, వీరబల్లె రాజేంద్రనాథరెడ్డి, మాజీ జడ్‌పిటిసి గొర్ల ఉపేంద్రారెడ్డి, మాజీ ఎంపిపిలు అంపాబత్తిన రెడ్డెయ్య, బండి చిన్నరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు కర్ణపు విశ్వనాథరెడ్డి, కొలిమి హారూన్, ఆవుల నాగభూషన్‌రెడ్డి, జిల్లా వ్యాప్తంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నిరసన అనంతరం రైతు సమస్యలపై జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్‌కు వినతిపత్రం సమర్పించారు.

సబ్ స్టేషన్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

- ఎపి ఇఆర్‌సి చైర్మన్ ఠాకూర్ రామ్‌సింగ్

సమావేశంలో మాట్లాడుతున్న ఠాకూర్ రామ్‌సింగ్

ప్రజాశక్తి -కడప

స్థల సేకరణలు పూర్తి చేసి కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఎపిఇఆర్‌సి) చైర్మన్ ఠాకూర్ రామ్‌సింగ్ ఆదేశించారు. శుక్రవారం కడపకు వచ్చిన ఆయన తొలుత కడప నగరంలోని పాత కడప సబ్‌స్టేషన్‌ను పరిశీలించి తగిన సూచనలు చేశారు. అనంతరం కడప విద్యుత్ భవన్‌లోని సమావేశ హాలులో ఎపిఎస్‌పిడిసిఎల్‌లోని కడప, అన్నమయ్య జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థల సేకరణలు పూర్తి చేసి కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నిరంతర నాణ్యమైన విద్యుత్ అందించడానికి అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాణాల ప్రకారం ప్రజలకు అందించే విద్యుత్తు సేవలు నిర్దేశిత సమయంలో పూర్తి చేయకపోతే సంబంధిత అధికారులు తిరిగి వారికి పరిహారం చెల్లించే విధంగా ప్రమాణాలు తీసుకొచ్చామని తెలిపారు. వీటిని దఢంగా ఆచరణలో పెట్టి ప్రజలకు అందించే విద్యుత్ సేవల్లో జాప్యం లేకుండా వారి సంతప్తికరస్థాయి సేవలు అందించాలని ఆదేశించారు. విద్యుత్ బకాయిల వసూళ్లపై దష్టి సహరించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే ప్రతి ఉద్యోగి సంస్థకు, వినియోగదారులకు మధ్య వారధిగా ఉంటారని, జవాబుదారీతనంతో పని చేయాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉంటూ, విద్యుత్ ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్షేత్రస్థాయి అధికారులు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులు చేయాలని తెలిపారు. డిస్కం, ఎపి ట్రాన్స్‌కో వారు ఎప్పటికప్పుడూ సంయుక్త సమావేశాలు ఏర్పాటు చేసుకుని అంతర్గత సమస్యలను పరిష్కరించుకోవాలని ఆదేశించారు. సమావేశంలో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ వరకుమార్, ఎపి ట్రాన్స్‌కో సిఇ కష్ణమ నాయుడు, ఎపిఇఆర్‌సి ఒఎస్‌డి ముణి శంకరయ్య, ఉమ్మడి జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్.రమణ, అకౌంట్ ఆఫీసర్ మధు, డిస్కం, ఎపి ట్రాన్స్‌కో ఎఇలు, అకౌంట్స్ అధికారులు పాల్గొన్నారు.

ఖాజాబీ మృతి కార్మిక ఉద్యమానికి తీరనిలోటు

- సిపిఎం జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు

ఖాజాబీ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రాయచోటి ప్రాజెక్ట్ పాత రాయచోటి అంగన్వాడీ సెంటర్‌లో 35 ఏళ్ల నుంచి సీనియర్ వర్కర్‌గా పనిచేసిన ఖాజాబీ తీవ్ర అనారోగ్యంతో గురువారం మరణించారని, ఆమె మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటని సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఖాజాబి స్వగ్రామం పులివెందుల నియోజకవర్గంలోని బసిరెడ్డిపల్లిలో శుక్రవారం నిర్వహించిన అంత్యక్రియలకు అంగన్వాడీ, సిఐటియు, సిపిఎం నాయకులు హాజరై వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాజాబి అంగన్వాడీ టీచర్‌గా యూనియన్‌లో సెక్టార్ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి జరిగిన 42 రోజుల సమ్మె వరకు క్రియాశీలకంగా పాల్గొంటూ నాయకత్వం వహిస్తూ అనేక రకాల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నారు. అనేక మందిని నాయకులుగా తీర్చిదిద్దారని గుర్తు చేసుకున్నారు. ఆమె చనిపోయినప్పుడు ఎర్రజెండా తన శరీరం ఊరేగాలన్న కోరిక మేరకు భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి లాల్ సలాం నినాదాలతో అంతిమ వీడ్కోలు పలికారు. ఆమె ఆశయాలు కోసం గట్టి కృషి చేయాలని అంగన్వాడీ, కార్మిక శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీలక్ష్మి, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, మధురవాణి, గౌరి, మాస్రూన్, అరుణ, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.జాబీర్, మాధవయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు, సకుమారి, ఓబుళమ్మ, సరళ, హాజీరా, ప్రభావతి, లక్ష్మిదేవి, మజహార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు : డిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మదనపల్లె డిఎస్‌పి కొండయ్య నాయుడు అన్నారు. శుక్రవారం మదనపల్లెలో సబ్ డివిజన్‌లోని పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై నిర్వహించిన ఈ సమావేశంలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. తరచూ వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తుండాలని సూచించారు. ఎన్‌ఐసి జిల్లా మేనేజర్ శ్రీకర్ లాల్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు కొన్ని కఠిన నిబంధనలు అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కార్యక్రమంలో సిఐలు, ఎస్‌ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

పేద రైతుల భూములను అమ్మేసిన బ్రోకర్లు : టిడిపి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పేద రైతుల భూములను బ్రోకర్లు అమ్మేశారని వారికి అండగా నిలబడితే అభాండాలు వేసి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొండ్రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మదనపల్లె ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కురబలకోట మండలం, అంగళ్లు గ్రామంలో వైసిపి ఐదేళ్ల పాలనలో ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి అండ చూసుకొని కొంతమంది బ్రోకర్లు పేద రైతుల భూములను అమ్మేసారని ఆరోపించారు. బాధిత రైతులు ఫిర్యాదు చేసినా ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి గుప్పట్లో పోలీసులు, రెవెన్యూ అధికారులు ఉండడంతో వారికి న్యాయం జరగలేదన్నారు. రెచ్చిపోయిన బ్రోకర్లు బాధిత రైతులను భయాందోళనలకు గురిచేసి భూములను అప్పనంగా కాజేశారన్నారు. వైసిపి పాలనలో ఎక్కడాలేని విధంగా అంగళ్లు ప్రాంతంలో భూ కుంభకోణాలు జరిగాయని వాటిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు భూ ఆక్రమణలతో తీవ్రంగా నష్టపోయిన రైతుల దుస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లి బాధిత రైతులకు అండగా నిలబడి వారి పొలాలను వారికి ఇప్పించే వరకు రాజీలేని పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ఉచ్చులో ఉన్న కొంతమంది పోలీసులు, రెవెన్యూ అధికారులు పేద రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో భూ బాధితులు రవి, ఆంజనేయులు, మునిస్వామి రెడ్డి, టిడిపి నాయకులు చంద్రారెడ్డి, నాగభూషణం, రమణప్ప పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ : 'మండిపల్లి'

ప్రజాశక్తి-రాయచోటి

ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజులలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. భూసమస్యలు ఏమైనా ఉంటే ప్రజాదర్బార్ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌కు సన్మానం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన అద్దేపల్లి ప్రతాప్ రాజుకు శుక్రవారం రాజంపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు భాస్కర్ ఆధ్వర్యంలో తాళ్లపాకలోని ఆయన గెస్ట్‌హౌస్‌లో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు మాట్లాడుతూ జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం తరపున తన వంతు సహాయ సహకారాలను అందిస్తామని తెలియజేశారు. నిధులు లేక మధ్యలో ఆగిపోయిన ప్రెస్‌క్లబ్ సమస్యను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కూటమి ప్రభుత్వం తనకు ఇచ్చిన బాధ్యతలను నిష్పక్షపాతంగా వ్యవహరిస్తానని తెలియజేశారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన రాజంపేట ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, కోశాధికారి సునీల్, ఉపాధ్యక్షులు ఓబులేసు, కమిటీ సభ్యులు రాయల్, మధుసూదన్, దుర్గయ్య, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె ట్రాఫిక్ సిఐగా మోహన్ కుమార్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె ట్రాఫిక్ సిఐగా మోహన్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సిఐగా పనిచేస్తున్న సిఐ కృష్ణయ్య బదిలీపై రాయచోటి పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో సిఐగా బాధ్యతలు చేపట్టిన మోహన్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రణాళికా బద్దంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ట్రాఫిక్ కష్టాలను అధిగమించేందుకు వాహనదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

సచివాలయంలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె మున్సిపల్ పరిధిలోని దొంతి వీధి సచివాలయాన్ని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ సమయంలో ముగ్గురు సిబ్బంది గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేసి, వారిపై శాఖాపరమైన చర్యలకు అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం తమ సమస్యలపై ప్రజలు సచివాలయాన్ని ఆశ్రయిస్తున్న నేపథ్యంలో సిబ్బంది లేకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించడంతో పాటు సంబంధిత శాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని, పని చేయలేని వారు స్వచ్ఛందంగా తప్పుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించినా, విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయ సిఇబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్న జెసి, అధికారులు

బంగారు భవిష్యత్తుకు కలిసికట్టుగా కృషి చేయాలి : జెసి

ప్రజాశక్తి-రాయచోటి : స్వర్ణఆంధ్ర విజన్-2047 లక్ష్య సాధనలో భాగస్వాములై స్వర్ణాం ధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తుకు కలిసికట్టుగా కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులకు సూచించారు. శుక్రవారం విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణ ఆంధ్ర 2047 విజన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని రాయచోటి కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ హాలులో వర్చువల్‌గా ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా అధికారులతో కలిసి జెసి వీక్షించారు. అనంతరం జెసి మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర విజన్‌లో పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికి నీటి భద్రత, రైతు-వ్యవసాయ సాంకేతికత, ప్రపంచ స్థాయి పంపిణీ వ్యవస్థ, శక్తి, ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్ని రంగాలలో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛఆంధ్ర, అన్ని దశలలో సమగ్ర సాంకేతికత తదితర అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం విజన్ డాక్యుమెంట్ను రూపొందించి నేడు ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఆయా అంశాలలో పరిపూర్ణమైన అభివృద్ధిని సాధించి అన్నమయ్య జిల్లా, స్వర్ణాంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తుకు కృషి చేద్దామని జేసీ పేర్కొన్నారు. సమావేశంలో డిఆర్‌ఒ మధుసూదన్‌రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-పీలేరు : పీలేరు కోర్టు ఆవరణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్టు 11వ అదనపు జిల్లా జడ్జి సుంకర శ్రీదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం పీలేరు కోర్టు ఆవరణంలో ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించినట్టు న్యాయమూర్తి తెలియజేశారు. కేసులు పరిష్కారం కోసం కక్షి దారులకు సౌకర్యంగా మూడు బెంచులను ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

పర్యాటక అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు

జాతీయ సదస్సు హాజరైన మాట్లాడుతున్న అతిథులు

ప్రజాశక్తి-పీలేరు

భారతదేశ ఆధ్యాత్మిక, ఆరోగ్య, పర్యాటక అంశాలు వైవిధ్యం కలిగి, అపారమైన అవకాశాలకు కేంద్రంగా ఉంటూ అంతర్జాతీయ దృష్టిని తాకేలా పర్యాటక రంగంలో కొత్త పుంతలు తొక్కడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. పీలేరు సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎం.శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు. సదస్సు ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెన్నై సవితా విశ్వవిద్యాలయం నుంచి ఆచార్య మిల్టన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ, పర్యాటకం పట్ల ఔత్సాహకులు, ప్రకృతి ప్రేమికులు, సాహస కృత్యాలు ఇష్టపడే వారికి ఆసక్తి పెరిగిందని, దాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వాలు పర్యాటక విధానాలను రూపొందించుకోవాలని తెలిపారు. పర్యావరణ, పర్యాటకం వలన కేవలం ఆర్థిక వృద్ధి కోణంలోనే కాకుండా పర్యావరణ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ అవగాహన అంశాలపై కూడా విద్యార్థి స్థాయి నుండే అవగాహన కార్యక్రమాలను చేపట్టాల్సి ఉందని తెలియజేశారు. పర్యావరణ పర్యాటకంతో ప్రకృతికి హాని జరగని విధంగా విధానాలు రూపొందించుకోవాలని తెలియజేశారు. భౌగోళిక వైవిధ్యం ఎక్కువగా ఉన్న భారతదేశంలో పర్యావరణ, పర్యాటకంలో అనేక రకాల అవకాశాలు ఉన్నాయని, పర్యాటక ప్రదేశాలను గుర్తించి, అభివృద్ధి చేసి, ప్రచారం కల్పించి, ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు. కార్యక్రమానికి గౌరవ అతిధిగా విచ్చేసిన బెంగళూరు గార్డెన్ సిటీ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ సుమిత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భారత దేశంలో పర్యాటక రంగం, పరిశోధన అధ్యయనాలు ఊపొందుకున్నాయని, వాటి అధ్యయన ఫలితాలను వివిధ రంగాలకు అన్వయింపజేసి అభివృద్ధి ఫలాలను పొందాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఆధ్యాత్మిక, ఆరోగ్య, పర్యావరణ రంగాలను పర్యాటకంతో అనుసంధానం చేయడం ద్వారా బహుముఖ అభివృద్ధికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో సదస్సు సమన్వయకర్త డాక్టర్ వెంకట రమణయ్య, గుల్బర్గా కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు గంగినేని రంగనాథం, అధ్యాపకులు సంధ్యా ఆదూరి, రఫీ, ఖాదర్ బాష, ప్రశాంత్, వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి వెనుక ప్రహరీ నిర్మించాలి : సిపిఎం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రాయచోటి ప్రభుత్వాసుపత్రి వెనుక ఉన్న ప్రహరీ కూలి రోడ్డు మీద పడడంతో బస్సులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మట్టి ఇటుక దిబ్బలు తొలగించి నూతన ప్రహరీ నిర్మించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజులు పేర్కొన్నారు. శుక్రవారం కూలిన గోడను సిపిఎం నాయకులు, వడ్డెర విద్యా వేదిక నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తయి ఏడాది దాటినా వెనుక ఉన్న రక్షణ గోడ కట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కారణంగా ఆసుపత్రిలోని ఇనుప వస్తువులు గేట్లు, మోటార్లు ఇంకా విలువైన వస్తువులు కూడా వెనుక దారిన పోవడానికి అవకాశం ఉందని తెలిపారు. వడ్డెర వంతుల విద్యా వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మారుతి శంకర్ మాట్లాడుతూ గోడ లేకపోతే దొంగలతో పాటు తాగుబోతులు, పందుల అడ్డాగా మారుతుందని తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ జోక్యం చేసుకొని ప్రభుత్వం, కాంట్రాక్టర్‌ల మీద ఒత్తిడి తెచ్చి గోడ నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. గైనిక్ విభాగానికి చెందిన కాంప్లెక్స్ వర్షానికి పూర్తిగా తడిచి గోడలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. మరోదఫా గోడలకు ప్లాస్టరింగ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి జి.మాధవయ్య బి.రెడ్డయ్య ఎస్.ఖాదర్ వలి, రైతులు పామయ్య, సిపిఎం, వడ్డెర వంతుల విద్యా వేదిక నాయకులు పాల్గొన్నారు.

కూలిపోయిన ప్రహరీని పరిశీలిస్తున్న నాయకులు

గుడిబండ సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న ఎంపిడిఒ

ఉద్యోగులు సమయపాలన పాటించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-కలకడ

సచివాలయ ఉద్యోగులు సమయ పాలన పాటించి విధులకు హాజరు కావాలని ఎంపిడిఒ అబ్దుల్ రహీం పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గుడిబండ, కదిరాయ చెరువు, నవాబుపేట, ఏనుగొండపాలెం, ముడియంవారిపల్లిసచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గుడిబండ సచివాల యంలో సిబ్బంది పూర్తిస్థాయిలో ఉండి ఎవరి పనులు వారు చేసుకుంటూ డ్యూటీలో నిమగ్నమై ఉండటం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయాలలో సిబ్బంది ఫీల్డ్ పై వెళ్లి ఉన్నందువల్ల తక్కువ సిబ్బంది ఉండటం గుర్తించి, సమయపాలన పాటించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్ర మంలో సీనియర్ అసిస్టెంట్ ప్రతాపరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

ఇల్లు కూలి రూ.మూడు లక్షల నష్టం

ప్రజాశక్తి-రామాపురం

రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ఇల్లు కూలి మూడు లక్షల వరకు నష్టం వాటినట్టు చిట్లూరు పంచాయతీ ముసలరెడ్డిగారి చెందిన బాధి తుడు ఒంటేరు శ్రీనివాసులు పేర్కొన్నారు. రెండు రోజుల నుంచి వర్షాలు కురుస్తుండటంతో తాము నివాసం ఉన్న ఇల్లు కూలి పోవడంతో నిరాశ్రయు లయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.కూలి పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నామని, ఉన్న ఇల్లు కూడా కూలిపోవడంతో రోడ్డున పడ్డామని అన్నారు. ప్రభుత్వం తమకు సాయం చేసి ఆదుకోవాలని కోరారు.

కూలిన ఇంటినిచూపుతున్నశ్రీనివాసులు

ఆగ్రో ఏజెన్సీని ప్రారంభిస్తున్న వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి

నాణ్యమైన ఎరువులు అందించండి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రైతులకు అవసరమైన నాణ్యమైన ఎరువులను అందించాలని వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి పేర్కొన్నారు. స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ ఆగ్రో ఏజెన్సీని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ధ్వజారెడ్డి మాట్లాడుతూ రైతులందరికీ చక్కటి ఎరువులను క్రిమిసంహారక మందులను అందజేయాలనే ఉద్దేశంతో ఈ ఆగ్రో ఏజెన్సీస్ అందుబాటులో ఉంటుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన రమేష్, నాగేంద్ర, రావూఫ్, సర్పంచ్‌లు, ఆనాల చెంగల్రెడ్డి, దొమ్మరాజు, సుబ్రహ్మణ్యంరాజు పాల్గొన్నారు.

గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి సాధించాలి : ఎఒ

ప్రజాశక్తి-పుల్లంపేట

గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి సాధించే దిశగా గ్రామపంచాయతీలు పనిచేయాలని మండల ఎఒ శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రజా పరిషత్ సభా భవనంలో గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సుస్థిర అభివృద్ధిపై అవగాహన కల్పించారు. మొదటి రోజు అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎఒ, ఇఒపిఆర్‌డి ముత్తయ్య మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించిన సమావేశాల్లో సుస్థిర అభివృద్ధి, లక్ష్యాలపై సంబంధిత అధికారులకు వివరించినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలకు అర్హులైన వారిని గుర్తించి వారికి ప్రయోజనం చేకూర్చేందుకు గ్రామపంచాయతీ ప్రణాళికలు రూపొందించారన్నారు. 2020-30 నాటికి అన్ని స్థానిక ప్రభుత్వాలు సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు తాగునీరు ఇబ్బంది లేకుండా, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత నిర్వహించినప్పుడే గ్రామాల అభివృద్ధి చెందాయని, గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వాడ కాన్ని వంద శాతం తగ్గించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో ఎఒ శ్రీధర్‌రెడ్డి, ఇఒపి ఆర్‌డి ముత్తయ్య, అంగన్వాడీ సూపర్‌వైజర్ నిర్మల, జయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెం ట్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎఒ

రైల్వే గేటు పడితే.. అరగంట ఆగాల్సిందే!

- వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం
- ఆర్‌యుబి మునిగిపోవడంతో తప్పని తిప్పలు

రైల్వే గేటు పడడంతో నిలిచిపోయిన వాహనదారులు

వర్షపు నీటితో మునిగిపోయిన ఆర్‌యుబి

ప్రజాశక్తి-నందలూరు

చాలా కాలం క్రితం దాదాపు కోటి రూపాయలకు పైగా వెచ్చించి నందలూరు రైల్వే స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. చినుకుపడితే ఆర్‌యుబి మొత్తం మునిగిపోయి వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. గురువారం కురిసిన వర్షానికి నీటితో మునిగిపోవడంతో రైల్వే గేటుకు ఇరువైపులా పట్టణ వాసులతో పాటు గ్రామాలకు చెందిన ప్రజలు రైల్వే గేటు పడడంతో వాహనదారులు గంటల కొద్ది వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లె, పాటూరు పంచాయతీలతోపాటు రాజంపేటకు చెందిన తొగురుపేట పంచాయతీ ప్రజలు నిత్యం బస్టాండ్‌కు రావాలన్నా , మండల కేంద్రానికి రావాలన్న రైల్వే గేటు గుండా లేదా ఆర్‌యుబి గుండా రావాల్సి ఉంటుంది. రైల్వే గేట్ ఇరువైపులా వేల సంఖ్యలో గృహాలు, నివాస ప్రాంతాలు, వివిధ కార్యాలయాలు, పాఠశాలలు అధిక సంఖ్యలో ఉన్నాయి. నిత్యం వాహన రాకపోకలు అధిక సంఖ్యలో సాగుతుంది. ఒకవైపు ట్రాఫిక్ సమస్య మరోవైపు రైల్వేగేటు సమస్య ఇంకోవైపు వర్షపు నీటితో మునిగిపో తున్న ఆర్‌యుబితో ఏళ్లతరబడి నరక యాతన అనుభవిస్తున్నామని ప్రజలు వాపోతున్నారు. ప్రతి ఏడాది వర్షాకాలంలో ఆర్‌యబి లోకి వర్షపు నీరు చేరడం, ఆర్‌యుబి పక్కనే ఉన్న చెయ్యేరు నుంచి కన్యకాచెరువుకు వెళ్ళు కయ్యం కాలువలో పవహించిన నీరంతా ఆర్‌యుబిలోకి చేరి మునిగి పోవడంతో రాకపోకలకు రైల్వే గేట్‌ని ఆశ్రయించడంతో నిత్యంరైళ్లు తిరుగుతుండడంతో రైల్వే గేటు మూసి వేయడంతో రాకపోకలకు ప్రజలు గంటల కొద్ది వేసి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు గట్టి చర్యలు తీసుకుని రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు : జెసి

వీరబల్లి: ప్రజలు ఇచ్చిన వినతులను పరిశీలిస్తున్న తహశీల్దార్ శ్రావణి

ప్రజాశక్తి-రామాపురం

భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేందర్ పేర్కొన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లి సచివాలయంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. జిల్లాలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్న మండలాల్లో రామాపురం ఒకటని అన్నారు. ఇక్కడ సమస్యలు పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. మండలంలోని 12 రెవెన్యూ గ్రామాల రైతుల నుంచి భూ సమస్యలపై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. మండల అధికారులు గ్రామాల్లోని భూ సమస్యలను పరిష్కారానికి చొరవ చూపాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు అధికారులు సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ మనీ, తహశీల్దార్ రామాంజనేయులు, ఆర్ఐ సమ్మత్‌ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.రమేష్‌రెడ్డి, సర్పంచ్ అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి, టిడిపి నాయకులు అయోధ్యపురం పట్టాభిరెడ్డి రైతులు ప్రజలు పాల్గొన్నారు. **నిమ్మనపల్లె :** రైతులకు ఉన్న భూ సమస్యలను పరిష్కరిం చడానికి, నిజమైన హక్కుదారులకు చట్టపరంగా న్యాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని తహశీల్దార్ ధనుంజయులు అన్నారు. శుక్రవారం రాచవేటివారిపల్లె సచివాలయం వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిథులుగా రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, సర్పంచ్ సుబ్రమణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులకు అనేక భూ సమస్యలు ఏర్పడడం జరిగిందన్నారు. ఎంతోమంది రైతుల భూములు కబ్జాలకు, ఆక్రమణలకు గురయ్యా యని తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వం నేరుగా పరిష్కరించడానికి గ్రామస్థాయిలో అధికారులే నేరుగా వచ్చి రెవెన్యూ సదస్సులను నిర్వహించి, రైతుల సమస్యలను అర్జీ రూపంలో తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి చర్యలు చేపట్టిందన్నారు. భూ కబ్జాలకు, ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వెంగంవారిపల్లె, ముష్టూరు గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అప్పటికప్పుడే ఇళ్ల నిర్మాణాల కోసం పొజిషన్ పట్టాలను జారీ చేయడం, ప్రజల అవసరాల కోసం కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను అందించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులో 200 లకు పైగా అర్జీలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సుబ్రమణ్యం, టిడిపి నాయకులు చంద్రారెడ్డి, నరసింహారెడ్డి, చక్రపాణి రెడ్డి, ఆర్ఐ అనంతలక్ష్మి, మండల సర్వేయర్ గోపీనాథ్, అటవీశాఖ అధికారి శోభారాణి, ఆర్ ఐ రమణారెడ్డి, మాజీ సర్పంచ్ నాగరాజా, విఆర్ఒలు, సర్వేయర్లు, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.**గాలివీడు:** స్థానిక పంచాయతీ పక్కిరారెడ్డిగారిపల్లి వద్ద శుక్రవారం జరిగిన జివిడి-1, జివిడి-2 రెవెన్యూ సదస్సులో 45 దరఖాస్తుల అందినట్లు తహశీల్దార్ జె.భాగ్యలత పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్వేయర్లు హేమనాథ్, చందన విఆర్ఒలు లక్ష్మీ ప్రసన్న, అల్లాబకాష్, రవీంద్రారెడ్డి, రైతులు పాల్గొన్నారు. **వీరబల్లి:** మండలంలోని డి.రాచపల్లి పంచాయతీ సర్పంచ్ సిద్ధవటం నాగులమ్మ ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సులో రైతులు, ప్రజలు, అందజేసిన వినతులను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శ్రావణి పేర్కొన్నారు. రెవెన్యూకు పింఛన్, హౌసింగ్, రిజిస్ట్రేషన్, సివిల్ సప్లై, మొత్తం 14 అర్జీలు వచ్చాయని తెలిపారు. భూ సమస్యలున్న రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు రవి, ఎంపిడిఒ నూర్జహాన్, ఎలక్ట్రికల్ ఎఇ కిషోర్, హౌసింగ్ ఎఇ వెంకటేష్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మహబూబ్ బాషా, రాయచోటి రిజిస్టర్ ఆఫీసర్ కృష్ణ నాయక్, మండల సర్వేయర్ సులోచన, విఆర్ఒ నరసింహులు, సర్వేయర్లు, విఆర్ఎలు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

మహిళల ఉజ్వల భవితకు 'కిశోరి వికాసం' : సిడిపిఒ

పీలేరు: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ శివశంకర్

ప్రజాశక్తి-కలికిరి

యుక్త వయసు బాలికలు, మహిళలకు కిశోరి వికాసం ఉపయుక్తమని సిడిపిఒ భారతి పేర్కొన్నారు. శుక్రవారం వాల్మీకిపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కలికిరిలో కిశోరి వికాసం కార్యక్రమం సిడిపిఒ భారతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపిడిఒ భానుమూర్తిరావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ కిశోరి వికాసం మొదటి విడత 2017లో నిర్వహించారని అన్నారు. బాలికల విద్య, పౌష్టికాహారం, రక్తహీనత, బాల్య వివాహాలను నిషేధించే చట్టాలను గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఎంపిడిఒ భానుమూర్తిరావు మాట్లాడుతూ కిశోరి వికాసం ద్వారా ఎంఎస్‌కెఎస్ వెల్ఫేర్‌లో సచివాలయం పరిధిలో విఒ గ్రూప్స్ ద్వారా తల్లులందరికీ అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఎంఒ మాట్లాడుతూ బాల్య వివాహం జరిగినప్పుడు తల్లి, బిడ్డ మరణం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, కాబట్టి బాల్య వివాహాలు జరగకుండా చూడాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేటర్ రఫీ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ అరుంధతి, రోహిణి కుమారి, సత్తాజ్ బేగం, ఎడబ్ల్యు డబ్ల్యుఎం ఎస్‌కెఎస్ వెల్ఫేర్ పాల్గొన్నారు.**పీలేరు:** క్షేత్రస్థాయిలో కిషోరి బాలికలకు తగిన విద్య, విజ్ఞానాన్ని అందించి, వారు జీవితంలో అన్ని విధాల ఎదిగేందుకు ప్రతి ఒక్కరం కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎంపిడిఒ శివశంకర్ తెలిపారు. పీలేరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బాలికా వికాసంపై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపి రాజమ్మ మాట్లాడుతూ సాధికారత దిశగా ఆడబిడ్డ వేసే ప్రతి అడుగుకు అందరం చేయూత ఇద్దామని అన్నారు. గ్రామీణ, మండల స్థాయిలో జరిగే బాల్య వివాహాలు, భ్రూణ హత్యలు (లింగవివక్ష), అసాంఘిక కార్యకలాపాల నివారణ అవకాశాలుంటా యనన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. బాలిక పూర్తి సామర్థ్యాన్ని అంచనా వేసుకునేందుకు కూడా ఇదో మంచి కార్యక్రమమని చెప్పారు. ఎంఇఒ లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వాలంబన మెరుగుపరిచే దిశగా బాలికల ఆలోచనా విధానం ఉండాలని అన్నారు. ప్రతి గ్రామంలో బాలికా సంఘాలకి ఆరోగ్య శాఖ ఎఎన్ఎంల సహాయ సహకారాలు అందించడంలో ముందుంటామని వైద్యాధికారులు తెలిపారు. కార్యక్రమంలో సిడిపిం రాజమ్మ, ఎంఇఒ లోకేశ్వర్ రెడ్డి, సిహెచ్ విజయలక్ష్మి ,హెచ్ఇ కొండయ్య, ఎపిఎం జవహర్‌బాషా, ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు అక్కాయమ్మ, స్వరూప, స్వర్ణ, ఉమ, ఎఎన్ఎంలు, వెలుగు సిసిలు, వారి సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కలికిరి: ప్రతిజ్ఞ చేస్తున్న ఐసిడిఎస్ అధికారులు, బాలికలు

జాబ్‌మేళాలో ఆరుగురికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండల కేంద్రంలోని సిటీ ఎస్.వెంకటసుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటిఐ లో శుక్రవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు అమర్ రాజా కంపెనీ ప్రతినిధి రాంప్రసాద్ పాల్గొన్నారు. విద్యా అర్హత, నైపుణ్యం, వయసు, తదితర అంశాలను పరిశీలించి ఆరుగురిని ఉద్యోగానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐటిఐ ఇన్‌స్ట్రక్టర్‌లు సురేంద్రబాబు, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

దేవాలయ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-బి.కొత్తకోట: దేవాలయ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం తుమ్మరకుంట గ్రామస్తుల పిటిఎం తహశీల్దారుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సర్వే నెంబర్ 1143లో శ్రీమల్లేశ్వరస్వామికి 5.36 ఎకరాల భూమి ఉందని తెలిపారు. తమ గ్రామానికే చెందిన పెట్టా గంగిరెడ్డి అనే వ్యక్తి పట్టా కృష్ణారెడ్డి, పట్టా వెంకట్రమణారెడ్డిల అండదండలతో ఆలయ భూమిని ఆక్రమించుకుని దేవాలయ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు .ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం దేవాలయ భూముల రిజిస్ట్రేషన్, ఆక్రమణలను రద్దు చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.శ్రీమల్లేశ్వర స్వామి భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో తుమ్మరకుంట గ్రామస్తులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి న్యాయం చేయాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

వృద్ధురాలు పెద్దలక్ష్మమ్మకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఎపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మదనపల్లె అధ్యక్షులు ఎన్.మునిగోపాల క ృష్ణ తెలిపారు. మదనపల్లె పట్టణానికి చెందిన నరసింహులుకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య పెద్దలక్ష్మమ్మ కాలవగట్టుపై రేకుల షెడ్డు వేసుకొని నివాసం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే పెన్షన్, ఉచిత బియ్యంతో కడుపు నింపుకుంటూ జీవనం చేస్తోందన్నారు. ఈ పరిస్థితిలో భర్త రెండో భార్య, ఆమె పిల్లలు కలిసి పెద్ద లక్ష్మమ్మను ఇంటి నుంచి గెంటేశారని అన్నారు. రోడ్డున పడ్డ పెద్దలక్ష్మమ్మ తన ఇల్లు తనకు ఇప్పించి న్యాయం చేయాలని కోరుకుంటోంది. ఆమెకు న్యాయం జరిగే వరకు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

ఎంపిడిఒ కార్యాలయంలో వృథాగా ఉన్న డస్ట్‌బిన్‌లు

రెండేళ్లుగా ఎంపిడిఒ కార్యాలయంలోనే డస్ట్‌బిన్లు

ప్రజాశక్తి-గాలివీడు

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో రెండేళ్లుగా డస్ట్ బిన్‌లు ప్రజలకు అందివ్వకుండా మూలన పడవేశారు. పారిశుధ్య నిర్వహణకు మండలంలో 17 గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణకు ప్రతి కుటుం బానికి రెండు డస్ట్‌బిన్‌లు పంపిణీ చేసేందుకు సిద్ధంగా చేసి ఉంచారు. వాటిని ప్రజలకు అందివ్వక పోవ డంతో పనికిరాకుండా పోతాయని ప్రజలు పేర్కొంటున్నారు. సకాలంలో ప్రజలకు అందకపోవడంతోనే పారి శుధ్య నిర్వహణ కూడా అద్వాన్నంగా ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. వీధుల్లో చెత్తదిబ్బలు ఎక్కువ అవడ ంతో రోగాల బారిన పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకో ని డస్ట్‌బిన్‌లను ప్రజలకు అందించి చెత్త సేకరణకు చేపట్టి పారిశుధ్యాన్ని మెరుగు పరచాలని కోరుతున్నారు.

పక్కా గృహాలను పరిశీలిస్తున్న ఎంపిడిఒ,ఎఇ

వేగవంతంగా గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-కలికిరి

ప్రభుత్వ గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపిడిఒ భానుమూర్తిరావు లబ్ధిదారులకు సూచించారు. శుక్రవారం ఆయన హౌసింగ్ ఇఒ చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి మదనపల్లి రోడ్డు లోని సిఎల్‌ఆర్‌సి బిల్డింగ్ పక్కన ఉన్న లేఅవుట్‌లో బిఎల్, ఆర్‌ఎల్, ఆర్‌సిలో ఉన్న గృహాల లబ్ధిదారులను కలిసి అందరూ డిసెంబర్ నెలాఖరు లోపల ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఎవరికైన ఎన్‌ఆర్ఇజిఎస్ తరపున కానీ, సంఘ మిత్రల ద్వారా ఎస్‌హెచ్‌జి రుణాలు ఎవరికైన రాకుంటే వారికి వెంట నే డబ్బులు ఇప్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ సిబ్బంది, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మదనపల్లె అర్బన్ : 2019 - 2024 సంవత్సరాల మధ్యలో హౌసింగ్ మంజూరై నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులు ఈ నెలాఖరులోపు నిర్మాణాలు పూర్తి చేసుకుంటే బిల్లులు మంజూరు చేస్తామని మదనపల్లె హౌసింగ్ ఎఇ ధీన్ దయాల్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వంద రోజులు యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పెండింగ్‌లో ఉన్న గృహ నిర్మాణాలను పూర్తిచేసే లక్ష్యంగా హౌసింగ్ శాఖ పని చేస్తోందన్నారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వం 2.0 హౌసింగ్ స్కీమును మొదలు పెడుతున్న ద ృష్ట్యా మార్చి 31లోపు గ ృహ నిర్మాణాలను పూర్తి చేసుకోలేని వారికి బిల్లులు అందవని స్పష్టం చేశారు. గ ృహ నిర్మాణాలు పూర్తిచేసుకునేందుకు ముందుకు వచ్చే లబ్ధి దారులకు సిమెంట్, కమ్మీ, ఇసుకను వేగవంతంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకుని బిల్లులు పొందాలన్నారు. హౌసింగ్ స్కీం 2.0 ఇంకా మొదలు కానందువల్ల మార్కెట్లో కూడా ఇటుకలు, కంకర, పునాదిరాళ్ల ధరలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో ప్రస్తుతం 4,475 ఇండ్లు పునాదుల వరకు, 274 ఇండ్లు మోల్డింగ్ వరకు,1329 ఇండ్లు గోడల వరకు ఉండగా, 918 ఇండ్లు పనులే మొదలు పెట్టలేదన్నారు. నియోజకవర్గానికి 15,392 ఇండ్లు మంజూరు కాగా 68 శాతం8,067 ఇండ్లు నిర్మాణాలు పూర్తి చేసుకోవడం జరిగిందని వెల్లడించారు.

నిందితుల అరెస్టును చూపుతున్న డిఎస్‌పి సుధాకర్

హత్య కేసులో ముగ్గురు అరెస్టు

- మూడు సెల్ ఫోన్లు, ఒక బైక్, రెండు పాస్ పోర్టులు స్వాధీనం
- రాజంపేట డిఎస్‌పి సుధాకర్ వెల్లడి

ప్రజాశక్తి-పుల్లంపేట

ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేట 10వ వీధిలో నివాసమున్న ఆంజనేయులు హత్యకేసులో నిందితులను అరెస్టు చేసి వారి నుంచి మూడు సెల్ ఫోన్లు, ఒక బైక్, రెండు పాస్‌పోర్టులు స్వాధీనం చేసుకున్నట్లు రాజంపేట డిఎస్‌పి సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7ను గట్టు వెంకటరమణ అనే వ్యక్తి తన తండ్రి ఆంజనేయులు ఇంటి ముందు వరండాలో నిద్రపోతుండగా గుర్తు తెలియని వ్యక్తులు తలపై రాడ్డుతో కొట్టి హత్య చేశారని ఫిర్యాదు చేశారని తెలిపారు. ఓబులవారిపల్లి పోలీసులు హత్యకేసుగా నమోదు సిఐ పి.వెంకటేశ్వర్లు దర్యాప్తు చేపట్టారని తెలిపారు. ఫిర్యాదు దారుడు భార్య లక్ష్మి, ఆమె అక్క చంద్రకళకు కుటుంబ విషయాలలో మనస్పర్థలు ఉన్నాయని అన్నారు. చంద్రకళ తన కూతురు పుట్టినప్పటి నుంచి తన తల్లి రత్నమ్మ వద్ద పెరిగిందని చెప్పారు. ఇటీవల కాలంలో చంద్రకళ తల్లి కూడా కువైట్‌కు వెళుతూ తన మనవరాలిని తన చిన్న కూతురు లక్ష్మి వద్ద వదలి వెళ్లగా ఇది చంద్రకళకు ఇష్టం లేదన్నారు. ఈ విషయంలో చంద్రకలకు తన తల్లి, చెల్లికి వాదనలు జరిగాయని అన్నారు. చంద్రకళ తన కూతురిని వేరే దగ్గర ఉంచి పెంచాలని కోరిందన్నారు. ఈ విషయంపై చంద్రకళ కువైట్ నుంచి మంగంపేటకు వచ్చి నవంబర్ 21న ఓబులవారిపల్లి పోలీసు స్టేషన్‌కు వెళ్లి తన కూతుర్ని తన ఇష్ట ప్రకారం హాస్టల్‌లో దూరంగా పెంచు కోడానికి ఇక మీదట తన కూతురుని తన తల్లి, చెల్లి వద్ద ఉంచనని వారు తన కూతుర్ని చూడటానికి కూడా రావద్దని చెప్పమని కోరిందని అన్నారు. చంద్రకళ ఇష్ట ప్రకారమే కౌన్సిలింగ్ ఇచ్చి పంపామని అన్నారు. ఈ విషయంల చంద్రకళ రాత పూర్వకంగా ఫిర్యాదు చేయలేదని చెప్పారు. కువైట్‌కు వెళుతున్నానని చెప్పి వెళ్లి పోయిందన్నారు. తన కూతురు పట్ల తన చెల్లి మామ అయిన గట్టు ఆంజనేయులు అసభ్యకరంగా ప్రవర్తించాడని ఫిర్యాదు చేయలేదన్నారు. కువైట్‌కు వెళ్లిన తర్వాత తన భర్త ఆంజనేయ ప్రసాద్‌తో తన చెల్లెలు మామ మన కూతురిపట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని అతన్ని హత్య చేయాలని కోరిందన్నారు. తన భర్త కువైట్ నుంచి వచ్చిన తన చిన్నాన్న కొడుకు నవీన్ అలియాస్ సింహాద్రిలు పన్నాగం పన్నారని అన్నారు. ఈనెల 7న తెల్లవారు జామున గట్టు ఆంజనేయులను తలపై ఇనుప రాడ్డుతో కొట్టి హత్యచేసి కువైట్‌కు వెళ్లి పోయాడని చెప్పారు. కేసును తప్పుదోవ పట్టించాలనే ఉద్దేశంతో ఆంజనేయ ప్రసాద్ యూట్యూబర్ అయినందున పోలీసులపై ఆరోపణలుచేస్తూ ఒక వీడియో అప్‌చేస్తే వైరల్‌అయ్యి తనపై ప్రజలు, బంధువులోల సానుభూతి కలుగుతుందని అనుకున్నాడని అన్నారు. కువైట్ నుంచి తన భార్యతో కలిసి ఇండియాకు వచ్చి ఓబులవారిపల్లి మండలం మంగళంపల్లికి వెళ్లే దారిలో నిందితులు సింహాద్రితో కలిసి లాయర్ వద్దకు వెళుతుండగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం రైల్వేకోడూరు జెఎఫ్‌సిఎం కోర్టులో హాజరు పరచినట్లు పేర్కొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

నా కక్షి కర్త అయిన శ్రీ కోనంగి ప్రసాద్ S/o కోనంగి కృష్ణప్ప, D/No. 4-32 గాలేటివారి పల్లి, కదిరి నాయిని కోట, ములకలచెరువు పోస్టు మరియు మండలం వారికి సంబంధించిన లింకు డాక్యుమెంట్ తన స్వగ్రామం నుండి మదనపల్లె కు వస్తున్నప్పుడు దారిలో పోయినది. సదరు డాక్యుమెంట్ నెంబర్ 2489/2024. ఇది ఎవరికైనా దొరికినచో తెలిపిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును. ఈ కింద తెలిపిన నెంబర్ కు తెలుపవలెను మొబైల్. 9740575839

షెడ్యూలు

అన్నమయ్య డి.తంబళ్ళపల్లె సబ్.డి., మొలకలచెరువు మండలం మొలకలచెరువు గ్రామ పంచాయితీకి చేరిన మొలకల చెరువు గ్రామం దాఖలా డోర్ నెం.10-490 వార్డు నెం.10 అసెస్సుమెంటు నెం.941 చెక్కు బంది మరియు కొలతల వివరం.

సర్కారు పుంజ సర్వే నెం. 423/3 పైకి

తూర్పు : రమణా రెడ్డిగారిజాగా, పడమర: దారాల బాషు గారి మిద్దె, ఉత్తరం: నేను ఇదివరలో వలిపి నారాయణ గారికివిక్రయించిన మిద్దే, దక్షిణం: 18 అడుగుల వెడల్పు గలరోడ్డు.

ఈ మధ్యన తూర్పు పడమర (ఉత్తరం వైపున) 20 అడుగులు, తూర్పు పడమర (దక్షిణ దిశన): 211/2 అడుగులు, ఉత్తర దక్షిణం (యిరు వైపుల): 37 అడుగులు. వెరశి 767.75 చదరపు అడుగులు లేక 85.31 చదరపు గజములు.

డి.మురళీక్రిష్ణ, B.A., L.L.B.
అడ్వకేట్,
మదనపల్లి. సెల్ : 9700322274.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) రాజంపేట
E.A.No : 82/2024 in E.P.No : 46/2016
O.S.No : 85/2014

శిద్దా శివారెడ్డి S/o late రామకృష్ణారెడ్డి, ఎర్రి పాపాయ గారి పల్లె (V), పాటూరు (P), నందలూరు మండలం, అన్నమయ్య జిల్లా. ...పిటీషనరు(DHR)

V/S

2.మాచుపల్లి యల్లమ్మ W/o కృష్ణమూర్తి died his LRS.
3. మాచుపల్లి కృష్ణమూర్తి S/o Late సుబ్బన్న, రిటైర్డ్ రైల్వే ఎంప్లాయి
4.మాచుపల్లి రమేష్, S/o కృష్ణమూర్తి
5.మాచుపల్లి సురేష్ అలియాస్ సుధాకర్ S/o కృష్ణమూర్తి
6.మాచుపల్లి శ్రీధర్ S/o కృష్ణమూర్తి
పై అందరిదీ D.No :1/63-1 అరవపల్లి (V), (Po) & మండలం, అన్నమయ్య జిల్లా.
...JDR NO-2

నోటీసు

పిటీషనరు DHR, పై EP లో 2వ రెస్పాండెంటు చనిపోయినందున రెండవ రెస్పాండెంటు వారసులుగా పైన కనబరిచిన 3to6 రెస్పాండెంట్లను వారసులుగా చేర్చమని పైన తెలిపిన E.A.No:82/2024 దాఖలు చేసినందున 3 to 6 రెస్పాండెంట్లకు ఏవైనా ఆక్షేపణలు ఉన్నయెడల 27-12-2024 ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా గానీ,వకీలు ద్వారాగానీ హాజరై విన్నవి చేసుకోనంతట మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//By order of the Court //
A.V. సుబ్రహ్మణ్యం,
అడ్వకేట్,
నందలూరు, మొబైల్ :9440129650

మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) నందలూరు
O.S. No : 148/2023

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, పెనగలూరు Represented by its Branch Manager ...వాది

V/S

1.జోరేపల్లి జయమ్మ W/o J. వేణుగోపాల్ రెడ్డి
2. జోరేపల్లి విక్రమ్ రెడ్డి S/o వేణుగోపాల్ రెడ్డి
పై ఇద్దరిదీ D.No:2/135 ఇండ్లూరు (V), పెనగలూరు (Po) & మండలం, అన్నమయ్య జిల్లా
...1&2 ప్రతివాదులు

దావా సమను

వాది, 1&2 ప్రతివాదులు బ్యాంకులోను రాబట్టు కొనుటకుగాను పై దావా దాఖలు చేసియున్నారు. కావున 1&2 ప్రతివాదులకు ఏవైనా ఆక్షేపణలు ఉన్నయెడల 08.01.2025 వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరు కానంతట పరోక్షముగా తీర్మానించబడును.

A.V. సుబ్రహ్మణ్యం,
వాదిపరం అడ్వకేట్,
నందలూరు,
మొబైల్ :9440129650